# చిదంబర రహస్యం

రచన :
శ్రీమతి పతానేని శ్రీశైల భ్రమరాంబ

కోటిపల్లి రేవు దాటేసరికి డిటెక్టివ్ ప్రసాద్‌కి ప్రాణం లేచివచ్చినట్లుగా వుంది. తను పుట్టి పెరిగింది కోనసీమ. యస్సెల్సి పూర్తి అయ్యేవరకూ అమలాపురంలో చదువుకున్నాడు. ఆ చుట్టుపట్ల వుండే చిన్నచిన్న వూళ్ళన్నీ తనకులాగా తెల్సినవే. జనని జన్మభూమిమీద తన కెంతో మమత, కానీ తల్లిచనిపోవడం, తను కాలేజీ జీవితంలో ప్రవేశించడం ఒకేసారి జరిగాయి. అప్పటి నుంచీ మళ్ళీ తను కోనసీమకు రాలేదు. చిన్నతనంలో తండ్రిపోయినా తల్లికూడా ఆ గడ్డమీదే మన్ను అవాలంది. పున్నమ వూరిల్లు కాస్తా తల్లిపోగానే విక్రయించి వెళ్ళిపోయాడు తను. తను ఎంత మద్రాసులో వున్నా, ఎన్ని సౌఖ్యాలు పొందుతున్నా, తనకి కోనసీమమీదే అభిమానం. అందుకే యీనాడు శర్మని అమలాపురం బదిలీచేసారని ప్రత్యేకం తను చూడ్డానికి వస్తున్నాడు. కోటిపల్లి గోదావరి ఎట్లా పొంగి పొర్లుతుందో డిటెక్టివ్ ప్రసాద్ హృదయంలో ఆనందం కూడా అల్లాగే పొంగుకొస్తోంది.

రేవుదాటి సవ దిగేసరికి ఇనస్పెక్టర్ శర్మ ఎదురొచ్చాడు, 'శర్మా! నువ్వు చాలా అదృష్టవంతుడవోయి. ఈ కోనసీమలో ఉద్యోగానికి వచ్చిన వాళ్ళకి తిరిగి మళ్ళీ వదలి రాబుద్ధికాదు' అన్నాడు చిరునవ్వుతో,

'ఇక్కడికివచ్చి రెండు నెలలైనా ఇప్పటివరకూ మాకు ఒక్క కేసుకూడా లేదనుకో. కోనసీమ వచ్చాక శరీరానికి సోమరితనమే రావడం కాకుండా మెదడుకి కూడా చురుకుతనం తగ్గిపోయిందేమో అనిపిస్తోంది.'

'అయితే మనం యిద్దరం తీరిగ్గా ఈ చుట్టుపట్ల ఊళ్లన్నీ సరదాగా తిరిగి వచ్చేందుకు నాకు సావకాశము అన్నమాటేనా?' అంటూ చిరునవ్వుతో అడిగాడు. శర్మ ప్రసాద్ కల్సి కారుమీద అమలాపురం వచ్చారు. అక్కడి పోలీస్ స్టేషనంతా చూపించాడు ప్రసాద్‌కి.

'శర్మా! మావూరు వెళ్ళి చూచివద్దామా?' అని ప్రసాద్ అనగానే జగన్నాధపురం వైపుకు కారు మళ్ళించాడు. కారు ఊరిబయట వరకూ వస్తుంది. అక్కడినుంచి కాలిబాటని వెళ్ళాలి. యిద్దరూ కార్లోంచి దిగి నడక సాగించారు. ఫర్లాంగుదూరం వెళ్ళేసరికి ఊళ్ళోయిళ్ళు కన్పించాయి. మొట్టమొదట పూరింట్లోంచి రెండు యిత్తడి గిన్నెలు ఒక జర్మన్ సిల్వరు గిన్నె చేత్తోపట్టుకు గుమ్మాలు దిగుతోన్న వీరమ్మ కన్పించింది.

'చూశావా శర్మా! నా చిన్నతనంనుంచీ కూడా ఈ వీరమ్మకి అంట్లు తోమడం, ప్రాచిపనులు చేయడమే పని. అప్పటికీ యిప్పటికి కూడా ఈమెలో ఏమీ మార్పు లేదన్నమాట. ప్రపంచకంలోని ప్రజ అందరిలోనూ ఎన్నిమార్పులు వచ్చినా ఈ వీరమ్మ జీవితంలో మాత్రం రవ్వంత మార్పుకూడా రాదు. ఎప్పుడూ నవ్వుతూ తృప్తిగా నిండుగా జీవిస్తుంది. తనంతట తను ఒక్కర్తే వుంటుంది' అన్నాడు ప్రసాద్.

అంతలో వీరమ్మ వీరిముందునుంచే వెడ్తూంటే 'వీరమ్మా! బాగున్నావా?' అని పల్కరించారు ప్రసాద్.

'ఎవరు బాబూ! పెసాదం బాబువా?' అంటూ ఆప్యాయతగా యింకా దగ్గరగా వచ్చి నిల్చుంది.

'వీరమ్మా! యింకా నీపన్లు నువ్వు మానకుండా చేసుకుంటూనే వున్నావన్నమాట.' అన్నాడు నవ్వుతూ.

'లేదుబాబూ! అందరి పన్లూ మానేశాను. కాని ఆ మేడోరిపని మాత్రం మానుకోలేదు. ఆ ఒక్కటే చేసుకొంటున్నాను.'

'ఆ మేడలో చాలా కుటుంబాలు ఉన్నాయా?' అంటూ మళ్ళీ అడిగాడు.

'ఎవరున్నారండి. జగన్నాధం బాబుగారు పోయారు కదా! శాంతమ్మగారు పెంచుకొంటూన్న అబ్బాయిగారు రేపు వస్తారంట. ఆయనగోరు పెద్దడాకటేరు పరీచ్చయి వస్తున్నారు. పాపం! శాంతమ్మగారి తల్లిగారు కూడా నెల్లాళ్ళక్రితమే గుండె జబ్బు మూలాన్ని అతాత్తుగా పోయారండి. శాంతమ్మగారి అప్పగోరు వారంరోజుల క్రిందటే వచ్చారండి. ఎల్లొస్తానండి. ఆరింట్లో ఇయ్యాల కానాపనండి.' అంటూ గబగబా వెళ్ళిపోయింది వీరమ్మ.

ప్రసాద్ శర్మా ముందుకు నడుస్తున్నారు. అంతలో ఆ వూరి కరణం సుబ్రహ్మణ్యం ఎదురొచ్చి ప్రసాదం!

ఎప్పుడూ రావడం? ఎక్కడుంటున్నావ్?' అంటూ కుశలప్రశ్నలు వేశాడు.

'మన ఊళ్లో అలతా కులాసాగా వున్నారా? మీ తమ్ముడు గోవిందంగారు ఖులాసాయేనా?'

'ఏనాటితమ్ముడు ప్రసాద్? వాడికి పెళ్ళవడం; వెంటనే ఓ కూతురు పుట్టడం; ఆపిల్లపుట్టిన ఏడాది లోపునే వాడు పోయాడు. అప్పటినుంచీ మా మరదలూ పిల్ల రాధాకూడా మా యింట్లోనే వుంటున్నారు. రాధ ఎస్సెల్సీ ప్యాసైంది. అదుగో ఆ జగన్నాథంగారి పెంపుడుకొడుకు కృష్ణమూర్తికి యివ్వాలని వుంది. ఆ శాంతమ్మగారికి తప్ప మిగతా అందరికీ ఆ పెళ్ళి చెయ్యాలనే వుంది. చిన్నప్పటినుంచీ రాధాకృష్ణు లిద్దరూ జంటగా వుండేవారు. రేపు కృష్ణమూర్తి వస్తాడట. యింతకీ మరి దైవచిద్విలాస ఎల్లావుందో!'

'ఏం? శాంతమ్మగారి కెందుకు యిష్టంలేదు? కట్నం మీద ఆశేమో?'

'కోరినంత కట్నం యిస్తామన్నాం. అయినా మొండి పట్టు పట్టుకకూర్చుంది. కాస్త నువ్వుకూడా రేపు కృష్ణమూర్తి వచ్చాక శాంతమ్మకి నచ్చచెబుతావా?'

'ఆవిడ కంత యిష్టం లేకపోతే మీరే మరో సంబంధం చూసుకో కూడదూ?' అన్నాడు శర్మ.

'శాంతమ్మకి బ్రహ్మాండమైన పెద్దమేడ, నూటయాభై యకరాల భూమి...ఇదికాక ఇంకా చాలా బంగారం వుంది...రొఖ్ఖం కూడా బాగా దాచిందనే చెప్పుకుంటారు.

బాగా తెల్సిన ఆవిడ కాబట్టి రాధను ఎంతో ప్రేమగా చూస్తుందని ఆశ. ఆ పెంపుడుకొడుకు తప్పించి 'నా' అన్నవాళ్లెవరూ లేరు.'

'మరి అక్కగారుకూడా వుంటోంది అని వీరమ్మ యిప్పుడే చెప్పింది' అన్నాడు ప్రసాద్.

'ఓ ఏడాదిక్రితమే అక్కగార్కి భర్త పోయాడు. ఇంక ఆమెకు ఆర్థికంగా గడిచేవిధం లేక ఇక్కడికే వచ్చేసింది ఆవిడకి రాధని చేసుకోవడం అంటే యిష్టమే.'

'అసలు కృష్ణమూర్తిగారికి రాధంటే యిష్టమేనా' అంటూ అడిగాడు శర్మ.

'కృష్ణకి కూడా యిష్టం కాబట్టే యింతగా ఆవిడని కోరుతున్నాం. ప్రసాద్! నువ్వు మరోలా అనుకోక రేపు ఓసారి యిక్కడికిరా! శాంతకి బాగా నచ్చచెబుదువు గాని' అంటూ చేతులు పట్టుకు అడిగాడు సుబ్రహ్మణ్యం.

'అల్లాగే! తప్పకుండా వస్తా' అంటూ ముందుకు నడిచాడు ప్రసాద్.

తిన్నగా జగన్నాథంగారి మేడముందుకు వచ్చారు 'శర్మా! ఓసారి జగన్నాథంగారింట్లోకి వెళ్ళి శాంతమ్మ గార్ని చూచి వద్దామా?' అన్నాడు ప్రసాద్.

'రేపు ఎల్లాగూ వస్తానని చెప్పావుకదా మళ్ళీ యిప్పుడెందుకు? నువ్వున్నంతసేపూ ఖులాసాగా గడపాలని నేననుకుంటే...'

'అయితే పద. మేముండే యిల్లుకూడా చూచాక యింక యింటికి పోదాం?' అంటూ ముందుకు నడిచాడు ప్రసాద్,

ఒక పెంకుటింటి ముందుకువచ్చి తపీమని ఆగిపోయాడు ప్రసాద్ 'శర్మా! యిక్కడే మాయిల్లు వుండేది ఆపూరింటికి బదులుగా యీ పెద్దయిల్లు వెలిసింది కాబోలు' అంటూ ఆ యింటిముందుకు వెళ్ళాడు. దొడ్డివైపు నుంచి వచ్చే వ్యక్తిని చూచి 'సుబ్బన్నా! బాగున్నావా?' అని పలకరించాడు.

'ప్రసాద్ బాబుగారా? బాగున్నారా బాబూ! మీరువుండే యీ ఇల్లు శాంతమ్మగారు కొనేశారండి. పశువులకోసం ఇక్కడ యీ ఇల్లు వెనకవైపు సావిడి కట్టించారండి.'

'ఈ ఊరంతా చాలా మారిపోయినట్లుందే!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాద్.

"ఇంకా మారిపోతుందండి. రేపు శాంతమ్మగారి పెంపుడు కొడుకు కృష్ణమూర్తిగారు వస్తారండి. ఇల్లు మేడా అంతా తెగముస్తాబు చేయిస్తున్నారు. అబ్బాయిగారు ఒప్పుకుంటే ఇక్కడ ప్రయివేటు డాక్టరుగా ప్రాక్టీసు పెట్టిస్తారుటండి. పెద్ద బిల్డింగు గట్రా కట్టించాలనుకొంటున్నారు. శాంతమ్మ గారు పెద్ద ప్లాను వేసుకూర్చున్నారండి."

ప్రసాద్ శర్మా సాయంత్రం వరకూ ఆ ఊరంతా తిరిగి మళ్ళీ కారు దగ్గరకొచ్చి కారు ఎక్కారు—

* * *

ప్రొద్దున్నే కాఫీ టిఫిన్లు పూర్తయి ప్రసాద్, శర్మ తీరుబడిగా బాతాకానీ వేసుకూర్చున్నారు.

సుబ్బన్న ఖంగారు గావొదుర్చుకుంటూ పరుత్తుగొచ్చి యినస్పెక్టరుగారూ! మా శాంతమ్మగారిని ఎవరో ఖూనీ చేశారండీ. త్వరగా రండి బాబూ! అంటూ ఆయాస పడ్తూ కూర్చున్నాడు.

ఆ మాటలువిన్న పోలీసు ఇన్‌స్పెక్టరు ఉలిక్కి పడ్డాడు.

"ఏమిటి జగన్నాథం గారి భార్య శాంతమ్మనా హత్య" ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాద్.

"అవును ప్రసాద్ బాబూ! కొడుకువస్తాడని వెయ్యి కళ్ళతో ఎదురుచూచే ఆ తల్లిని ఏదుర్మార్గుడో..."

శర్మ లేచాడు పోలీసులకోసం కబురుచేసి తను డ్రెస్సు వేసుకొంటున్నాడు.

"ప్రసాద్‌గారూ! మీరు కూడా ఓ సారిరండి. శాంతమ్మ గారి అప్పగారు గోలెత్తి పోతున్నారు. ఇంకా పట్నంనుంచి కొడుకురాలేదు" అన్నాడు సుబ్బన్న.

కారు వెళ్ళని ప్రదేశం కాబట్టి పదిమంది పోలీసు సిబ్బందితో ఇనస్పెక్టరు శర్మ, డిటెక్టివ్ ప్రసాద్ అంతా సైకిళ్లమీద బయల్దేరారు.

ముందుగా శర్మ ప్రసాద్ హత్య జరిగిన ప్రదేశానికి వచ్చారు. శాంతమ్మకి నలభై ఏళ్ళ వయస్సు దాటినా పాతికేళ్ల యువతిలావుంటుంది. చాలా సౌందర్యవతి. ఎవరో నెత్తిమీద బలంగా రోకలితో కొట్టి హత్య చేశారు. ఆకొట్టడంలో తలంతా పూర్తిగాచితికిపోయేలా నిర్దయతో ఎన్నోసార్లు కొట్టి వుంటారు, వేలు ముద్రలు గాని, మరేదైనా ఆధారాలు గాని దొరుకుతాయేమోనని యస్. ఐ. శర్మ ఆ ప్రదేశమంతా గాలించాడు. ఆ రోకలిని కూడా ఎల్లాంటి రక్తపు వేలి ముద్రలు లభించలేదు.

ప్రసాద్ కూడా శవాన్ని పరీక్షగా చూచాడు. హంతకుడు మనస్సులో ఏదో పెద్ద ద్వేషాన్నీ, కసినీ, పెట్టుకుని అగ్నిపర్వతంలా విజృంభించి ఆమెతో పెనగులాడాడు. ఆమె శీలాన్ని చెరచడానికి వచ్చినట్లు కూడా జాకట్టు చిగురునుబట్టి నిర్ణయించాడు. శాంతను హత్య చేసిన హంతకుడు స్వతహాగా పిరికివాడు. పెద్ద ఆవేశం ఉప్పెనలా ముంచుకొచ్చి విజృంభించాడు. ఆ పర్యవసానం చివరికిల్లా పరిణమించింది.

అంతలో డాక్టరుకూడా వచ్చాడు. అందర్నీ బయటకు పంపించి శవంవున్న గది తలుపుమూసి డాక్టరు పరీక్షించి "హత్యముందు ఈమె శీలాన్నికూడా హంతకుడు చెరిచాడు. రోకలితో ప్రక్కల్లోనూ, గుండెలమీద కూడా బలంగా పొడిచాడు" అని డాక్టరు చెప్పాడు.

శాంత ప్రవర్తనలో ఏమైనా చెడువుందేమోనని ఆమెకి ఎవరైనా రహస్య ప్రియుడు వున్నాడేమోనని అందర్నీ అడిగాడు ప్రసాద్.

శాంత అసలు ఎక్కువగా ఎవరితోనూ మాట్లాడేది కాదనీ, మగవాళ్ళతో బొత్తిగా మాట్లాడదనీ, ఎప్పుడూ మేడమీద గదిలో కూర్చుని చదువుకుంటూ, వ్రాసుకుంటూనే కాలం గడిపేదని, ఆమె శీలం అగ్నిలాంటిదనీ అందరూ చెప్పారు. ఈ హత్య మాత్రం మేడమీద ఆమె గది బయట హాలులో జరిగింది.

లోపలికెళ్ళి గదుల్లోవున్న పెట్టెలు పరీక్షించారు. కొన్ని పెట్టెలు తాళాలు తీసి మళ్ళీ తొందరగా వేసినట్లుగా లోపలవుండే విలువగల చీరలు, కవర్లు కొన్ని బయటకు కన్పిస్తున్నాయి. కొన్ని పెట్టెలు పూర్తిగా తాళాలు వేసివున్నాయి. యినప్పెట్టె తల్పులు బాగా తెరుచుకుని లోపల అంతా ఖాళీగా కన్పిస్తోంది. మేడమీదికి ఎక్క వెళ్లేందుకు అవకాశంలేదు. మరి దొంగ మేడలోకి ఎల్లా ప్రవేశించాడు? అపహరించబడిన ధనం, ఆభరణాలు ఎంతో కూడా ఎవరికీ తేలలేదు.

"ఈ యింట్లో మగవాళ్లు ఎవరున్నారు?" అని అడిగాడు ప్రసాద్.

వీరమ్మ ముందుకువచ్చి ఈ యింట్లో మొగోరెవ్వరున్నారండీ. "శాంతమ్మగారి తల్లి పోయినప్పుడు మాత్రం ఆవిడ కర్మకోసం శాంతమ్మగారి మేనమామ వినాయక రావుగారు వచ్చారు. అప్పటినుంచీ అప్పుడప్పుడు ఆయన మాత్రం వచ్చి వెడ్తున్నారు. మళ్ళీ మొన్ననే రమ్మని శాంతమ్మగారు కబురుచేస్తే నిన్ననే వినాయక రావుగారు వచ్చారు. నిన్నను ఆయన వచ్చినప్పటి నుంచీ యింటికి తోరణాలు కట్టి, మేడమీద పటాలు అవీ సర్దుతూ పనిలోనే వున్నారండి. రాత్రి అరుగుమీద వీధి గదిలో పడుకున్నారండి. వినాయకరావు గార్కి ప్రొద్దున్నే తోటలోకి వెళ్లి నిత్యకృత్యాలు తీర్చుకుని కాలువలో స్నానంచేసి రావడం అలవాటు. అందుచేత వెళ్లిపోయారు కాబోలు" అంది వీరమ్మ.

(తరువాయి 16వ పేజీలో)

(13వ పేజీ తరువాయి)

ప్రసాద్ వినాయకరావు రాత్రి పడుకున్న గదిలోకి వెళ్లాడు. మంచం దగ్గరవున్న బీడీ తాలూకు బూడిద నుగ్గుము పరీక్షగా చూచాడు. ఆ గదిలో మూలగా పడి వున్న బీడీ పీకలన్నీ ఏరి కాగితాన్ని కట్టి జేబులో భద్రంగా దాచుకున్నాడు ప్రసాద్.

వరండామీద బోర్లాపడి నెత్తి కొట్టుకు ఏడుస్తూన్న కాంత అక్కగారు సుగుణ దగ్గరకు వచ్చారు శర్మ ప్రసాద్‌లుకల్సి, గోలెత్తి పోతున్న సుగుణని ఓదార్చడం అక్కడ ఎవరితరం లేకపోయింది.

ఎల్లాగో శర్మా ప్రసాద్ ధైర్యం చెప్పి సుగుణను ఊరుకోబెట్టే సరికి తాతలు దిగొచ్చారు.

"సుగుణమ్మగారూ: మిమ్మల్నీ దుఃఖసమయంలో ప్రశ్నించడం మా అభిమతంకాదు. అయినా మా ఉద్యోగ ధర్మం ప్రకారం మిమ్మల్ని విషయాలు ఇక్కడ తప్పనిసరి. దయచేసి జవాబివ్వమని కోరుతున్నాం" అని బ్రతిమాలారు.

"ఊఁ! అడగండి" అంది వచ్చే దుఃఖంలోని ఎక్కును ఆపుకొంటూ సుగుణ.

"మీ శాంత ప్రవర్తలో మీకేమైనా లోపం కన్పించిందా?" అది నిప్పులాంటి మనిషి. తప్పు అనేది కంచుకాగడా పెట్టి వెతికినా శాంతలో లేదు.

"రాత్రి ఎవరైనా మగవాళ్లు మేడమీదికి వెళ్ళడం చూచారా?"

"అమ్మయ్యో! రాత్రి ఎనిమిది దాటితే ఆడవాళ్లకే మేడమీదికి వెళ్లేందుకు హక్కు లేదు. యింక మగ పురుగుకు కూడా అది అసాధ్యం."

"పోనీ బయటనుంచి ఎవరైనా మేడమీదకు ప్రవేశించేందుకు వీలుంటుందా?"

మేడకు నాల్గువైపులా కర్రలు పట్టుకు పాలేర్లూ నౌకర్లూ కాపలాకాస్తారు. యింటిచుట్టూ తిర్గుతూ పెంపుడు జాగిలం కావలం వుంటుంది. కొత్తవాళ్లు ఎవరొచ్చినా, మా కుక్క మీద పడి పీకేస్తుంది.

"పోనీ ఈ పని ఎవరుచేశారని మీకు అనుమానంగా వుంది?"

"మా చెల్లెలుకు అసలు శత్రువు అనే వాళ్ళు లేరు. మేడమీదకు వెళ్ళి స్వొత్తంతా అపహరించి చెల్లెల్ని చంపేటంత దుర్మార్గులు ఎవరో మీరే తెల్సుకోవాలి."

"నిన్నను తిర్చుగా మేడమీదికి ఎవరు వెళ్ళారో చెప్పగలరా?"

"ఆ చెప్తాను. ఆకరణం సుబ్రహ్మణ్యం మాత్రం మా మామయ్య గోడలికి పటాలు అమరుస్తూంటే పదిసార్లు తిరిగాడు. ఇదంతా ఆ కరణంపనే."

"శాంతమీద కరణం సుబ్రహ్మణ్యానికి అంతకోపం ద్వేషం ఎందుకుంది?"

"తన తమ్ముడు కూతుర్ని మా కృష్ణమూర్తికి చేసుకోమంటే శాంత సుతలామూ అంగీకరించలేదు."

ఎందరు ఎన్నివిధాలా చెప్పినా రాధాకృష్ణులు మాత్రం భార్య భర్తలు ఎన్నటికీకారు. వారిద్దరికీ పెళ్ళి జరుగదు. అనేది. అందుకే శాంతను చంపి ఆ అడ్డును తొలగించుకున్నాడు కరణం. ముమ్మాటికీ మా చెల్లెలిని చంపినవాడు కరణమే. కన్నతల్లి కట్టుకున్న భర్త నమ్ము విడిచిపోయినా జీవితాంతం నాకేలోటునూ రాకుండా చూస్తానని చెప్పిన నా శాంతని పొట్టను పెట్టుకున్న నీచుడు ఆ సుబ్రహ్మణ్యమే" అంటూ సుగుణ మళ్ళా శోకం ప్రారంభించింది.

నిన్న రాత్రి మీరు ఎక్కడ పడుకున్నారు? "నేనూ వీరమ్మా చావడి ప్రక్కనున్న పడకగదిలో పడుకున్నాం"

"వీరమ్మ ఎప్పుడూ రాత్రిళ్ళు యిక్కడే పడుకుంటుందా?" "వీరమ్మ యింట్లోవుంటే మా శాంతకి చాలా ధైర్యం. అందుకే ఎప్పుడూ వీరమ్మని యిక్కడే వుండ

(15వ పేజీ తరువాయి)

అమెరికాలో టాగోర్‌కీ, స్వామి వివేకానందకు కలిగిన అనుభవాలలో పోలికలు ఉన్నాయి. అమెరికన్ వాతావరణం ఉత్సాహ భరితంగాను, అదే సమయంలో విచిత్రంగాను ఉన్నట్టు ఉభయులకూ అనిపించింది. ఆ పరిస్థితులకు అలవాటు పడడానికి ఉభయులూ కొంత ఇబ్బందిపడ్డారు. అయితే, వారు ఉభయులుకూడా అమెరికనులకు మరపురాని వ్యక్తులయారనడంలో మాత్రం సందేహంలేదు. -జాలిన్ హేన్స్‌హోమ్స్

మని మా చెల్లి చెప్పేది. అప్పుడప్పుడు యింటి దగ్గర నిద్రించినా తరుచుగా యిక్కడే వుంటుంది వీరమ్మ."

"నిన్న రాత్రి మీరు ఎన్నిగంటలకు నిద్రించారు?"

"పది అయ్యేసరికి అన్ని తలుపులు బందుచేస్తాం."

శాంత మళ్లీ లేచి క్రిందకు వచ్చినట్లు మీకేమైనా అలికిడి అయిందా?"

"రాత్రి ఎనిమిది దాటితే శాంత గదిదాటి బయటికి రాదు" "సరేనండి. సాధ్యమైనంత త్వరలో హంతకుడెవడో తెల్సుకుని పట్టి బంధిస్తాను" అన్నాడు ప్రసాద్.

"హంతకు డెవడో తెలుస్తుంటే ఇంకా ఎప్పుడో పట్టుకుంటా నంటారేమిటి?" అంటూ అక్కడవుండే నౌకర్లు, సుగుణ అంతా కూడా కరణమే హంతకుడని ధృడంగా చెప్పారు.

"ప్రసాద్! కరణం యింటికి వెడదాం నడవండి" అంటూ మెట్లు దిగబోతుంటే వినాయకరావు ఎదురొచ్చాడు.

"సుగుణా! యిప్పుడే ఘోరవార్త విన్నాను" అంటూ దుఃఖంతో పూడుకుపోయిన స్వరంతో వినాయకరావు అనడం "మామయ్యా కరణం ఎంత దురంత చేశాడు. మనకొంప కూల్చేశాడు." అంటూ రోదించడం ఒకేసారి జరిగింది.

"వినాయకరావు గారూ! ఒక్కసారి మీ రిల్లా వస్తారా?" అని పిలిచాడు శర్మ.

"చిత్తం." అంటూ గుమ్మం బయటకు వచ్చి నిల్చున్నాడు.

"మీ రెక్కడ పనిచేస్తున్నారు?"

ఎంప్లాయ్ మెంటు ఆఫీసులో క్లర్కుగా వున్నాను"

"మీకు పిల్ల లెందరు?"

"అయిదుగురు"

"మీకు జీతంకాక ఆస్తి పాస్తులేమైనా వున్నాయా"

ఆ మాటకు వినాయకరావు ముఖం జేవురించింది "ఏమీ లేవు" కటువుగా చెప్పాడు.

ప్రసాద్ చిరునవ్వుతో "మీ ముఖంమీద ఆ గీర్లు ఏమిటండీ?"

"స్నానానికి వెళ్ళేటప్పుడు చెట్టుకొమ్మ తగిలింది"

"మీరు ఎన్ని మైళ్ళు నడిచివెళ్లి స్నానంచేసి వచ్చారో తెల్సుకోవచ్చునా?"

"దాదాపు అరమైలు"

"శాంతమ్మగారి కొడుకు వచ్చేవరకూ మీరు వుంటారా?"

"అసలు అందుకేగా నన్ను రమ్మని పిలిపించింది మా శాంత. అంతలో ఆకరణం ఇంతపని చేస్తాడనుకోలేదు."

"కరణం చేసినట్లుగా మీరు ధృవపర్చి చెప్పగలరా?"

"నేనే కాదు ఆతడే హంతకుడని ఇక్కడ అందరికీ తెల్సు."

"ఓహో అల్లాగా?" అంటూ విప్పారిన ముఖంతో ప్రసాద్ వినాయకరావు ముఖంలోని మార్పును జాగ్రత్తగా గమనించాడు.


"యిక్కడ యింత గొడవ జరిగిగా ఆ కరణంగాని వారింట్లో ఆడవాళ్ళుగాని ఈ గుమ్మంలోకే రాలేదంటే అర్థంకావడంలేదూ?" అన్నాడు మళ్లా వినాయకరావు

శర్మ మిగతా పోలీసులు కరణం యింటివైపు నడుస్తుంటే ఆలోచనతో ప్రసాద్ కూడా వారి వెనకాలే వెళ్లాడు.

"కరణంగారూ! శాంతమ్మగారి హత్యని గురించి మీ కెంతవరకు తెల్సు" అని అడిగాడు శర్మ.

(సశేషం)

★



# చిదంబర రహస్యం

(గత సంచిక తరువాయి)

'నేనేమీ ఎరగనండి. అంతా ఈ హత్య నేనే చేశానని అంటూంటే నాకేమిటో భయంగా వుంది. మీరు బాగా ఆలోచించి అసలు హంతకుడు ఎవరో తెల్సుకోండి' అన్నాడు ఒణికిపోతూ సుబ్రహ్మణ్యం.

'రాత్రి మీరెక్కడున్నారు?'

'నిన్న సాయంత్రం ఎవరో దస్తావేజు వ్రాయడానికి రమ్మంటే వెళ్లాను. రాత్రి ఒంటిగంటవరకూ వాళ్లంతా ఆ వ్యవహారం మాట్లాడుకొంటూంటే నేనూ అక్కడే వున్నాను.'

'అయితే ఆ దస్తావేజు వ్రాశారా?'

'లేదండి. ఆ భూమిమీద ఏదో హామీ వుందన్న కారణంచేత చెడిపోయింది. రాత్రి ప్రొద్దుపోయిందని అక్కడే వుండి ఉదయమే వచ్చానండి.'

'లోపలికి వెళ్లి ఆడవాళ్లతో మాట్లాడవచ్చునా?'

'నిరభ్యంతరంగా రావచ్చు' అన్నాడు సుబ్రహ్మణ్యం.

డిటెక్టివ్ ప్రసాద్ శర్మ లోపలికి వెళ్లేసరికి యింట్లో వున్న ఆడాళ్లంతా అక్కడే వున్నారు.

ఒకామెకు నలభై ఏళ్లు. ఇంకొక ఆమెకు పదహారు. ఇద్దరూ యించుమించు ఒకే పోలికగా వుండడంచేత తల్లి కూతుళ్లు అని వివరంగా చెప్పకుండానే గ్రహించాడు ప్రసాద్.

'మీ అమ్మాయి రాధ అంటే శాంతమ్మగారికి యిష్టమేనా?' అని ప్రశ్నించాడు ఆమె వైపుకి చూస్తూ ప్రసాద్.

'రాధా నేనూ అంటే శాంతకి ప్రాణం. ఆవిడకి మామీద ఎప్పుడూ అయిష్టం లేదు.'

'రాధని కృష్ణునికిచ్చి పెళ్లిచెయ్యడంలో మీరెప్పుడైనా ఆమెతో సంప్రదించారా?'

'ఆ పెళ్ళి జరగదని, జరగడానికి వీల్లేదనీ చాలాసార్లు నాతో చెప్పడంచేత యింక ఆసంగతి ఎప్పుడూ శాంత దగ్గర నేను ఎత్తలేదు. ఎత్తేదాన్నికాదు.

'అందుకు కారణం ఏమిటో కొంచెమైనా చెప్పగలరా?'

'ఆ భగవంతునికీ ఆమెకీతప్ప యింకెవ్వరికీ తెలియదు. రాధ అంటే శాంతకి విపరీతమైన ప్రేమ వుంది. తనకి కోడలిగా మాత్రం అంగీకరించేదికాదు' అంటూ సహజంగానే చెప్పింది రాధ తల్లి.

'యింక సుబ్రహ్మణ్యమే హంతకుడనడానికి సందేహం లేదు. అరెష్టు చేద్దాం!' అంటూ ప్రసాద్ ముఖంలోకి చూచాడు శర్మ.

'రాధా! నిన్నొక్క ప్రశ్న అడుగుతాను-నిజం చెబుతావా?' అంటూ రాధ ముఖంలోకి చూచాడు ప్రసాద్.

'అడగమన్నట్లు కళ్లతో చూచింది రాధ.'

'నువ్వూ కృష్ణ బావా మరదళ్లలా అన్యోన్యంగా తిరుగుతూంటే శాంతకి యిష్టంగా వుండేదా?'

రాధ కళ్లల్లోంచి నీళ్లు జలజలా రాలాయి. అయినా మళ్లీ ధైర్యం తెచ్చుకుని 'నేనెప్పుడైనా సరదాగా 'బావా!' అని పిలుస్తోంటే 'అల్లా వద్దు కృష్ణా!' అని పిలవమనేది.

శాంత అత్త వింటూంటే బావా! అని పిలవడానికి కూడా నాకు భయంగా వుండేది. ఇవ్వాళ కృష్ణ వచ్చేటప్పుడు నేను మంచి చీర కట్టుకుని వుండాలని మొన్ననే ఓ సిల్కు చీర తెప్పించి యిచ్చింది.

'శర్మా! ఇంక పోదాంపద. కృష్ణమూర్తి వచ్చాక యింకా మిగిలిన వివరాలు తెల్సుకుందాం!'

ప్రసాద్ బుర్ర ఆలోచనలతో గిర్రున తిరిగిపోతోంది. అరగంటలో అక్కడ పనంతా ముగించుకుని-ప్రసాద్! కరణాన్ని అరెష్టుచేసి తీసుకువెళ్లాలని నా వుద్దేశం.'

'మిష్టర్ శర్మా! కరణం ఎక్కడికీ పోడు. తొందరపడ్డం శ్రేయస్కరం కాదు.' అంటూ ప్రసాద్ నిరాకరించడంతో అంతాకల్సి స్టేషన్‌కు వచ్చేశారు.

సరిగ్గా మధ్యాహ్నం పన్నెండు గంటలకి కృష్ణమూర్తి వచ్చినట్లుగాను, తల్లి శవందగ్గరపడి ఆడదానికంటే ఘోరంగా గోలెత్తిపోతూన్నట్లు సుబ్బన్నవచ్చి శర్మకీ, ప్రసాద్‌కీ చెప్పాడు. వెంటనే సైకిళ్లమీద ఆ యిద్దరూ కల్సి శాంత యింటికి వెళ్లారు. కాళ్ల బూటైనా విప్పకుండా కృష్ణమూర్తి శాంత శవంమీదపడి గోలెత్తిపోతున్నాడు.

"కృష్ణా! నిన్ను యీ దుఃఖసమయంలో ప్రశ్నలతో విసిగించడం నా అభిమతం కాదు. అయినా ఉద్యోగ ధర్మంవల్ల కొన్ని ప్రశ్నలకు నువ్వు జవాబివ్వక తప్పదు." అన్నాడు ప్రసాద్.

"నేను డాక్టరు ప్యాసై వస్తాననీ యనభైవేలుపోసి బిల్డింగు కట్టించి నాచేత ప్రాక్టీసు పెట్టించాలనీ అమ్మ ఎంతో ఉవ్విళ్లూరింది. నా రాకకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నానని వ్రాసింది. నా పెళ్ళికోసం పది వేల రూపాయిల బంగారంలో వస్తువులు చేయించానంది నా మీద ఎన్నో ఆశలు పెట్టుకుంది. చివరకు ఆఖరి సారిగా కూడా చూచేందుకు ప్రాప్తంలేక పోయింది" అంటూ వలవలా ఏడ్చాడు కృష్ణమూర్తి.

"అయితే నీ పెళ్ళికోసం కాంత ఎక్కడైనా పిల్లని చూచిందా? లేక రాధకిచ్చి పెళ్ళి చెయ్యడానికి ఒప్పుకుందా?"

"రాధను పెళ్లాడ వద్దని నాచేత వాగ్దానం చేయించుకుంది అమ్మ. రాధకికూడా ఓ మంచి సంబంధం ఏడాక్టరునైనా చూడమంది. నాకు నచ్చిన ఏ పిల్లనైనా సరే చేసుకోమంది. రాధకు కాబోయే వరునకి ఎంత కట్నమైనా యిద్దామనీ నాతో సమానమైన వాణ్ణి తెమ్మని అమ్మ చెప్పింది."

"మీ అమ్మ కథలు వ్రాస్తారా?"

ఆవిడ కాలాన్ని ఎంతో అమూల్యంగా భావించేది ఒక్కక్షణంకూడా వ్యర్థా పోకుండా వ్రాత, చదువుతో గడిపేది. ఎన్నో కథలు నవలలు వ్రాసింది. ఆవిడకు కవిత్వం, సాహిత్య విజ్ఞానం పుట్టుకతో వచ్చినదే. అమ్మ దగ్గరనుంచే ఆ శక్తిని నేను పొందగల్గాను."

"దయచేసి మీ అమ్మగారు వ్రాసిన వ్రాత ప్రతులు గాని అచ్చు అయినవిగా ఆమె రచనలువుంటే ఇస్తారా? వాట్ల వల్ల ఏదైనా ఈమె మనస్థత్వాన్ని తెల్సుకో గల్గుతామేమో"

అల్లా ఆ గదిలోకి 'రండి' అంటూ కాంతమ్మ పుస్తకాల బీరువా తెరచి చూపించాడు. కృష్ణమూర్తి. ప్రసాద్ ఆ బీరువాలోని కాగితాలన్నీ పరీక్షించి కొన్నింటిని మాత్రం కట్ట కట్టుకు చంకని పెట్టు కున్నాడు. హఠాత్తుగా ప్రసాద్‌కి ఏదో గుర్తొచ్చినట్లు కాంత పడుకునే పరుపు క్రింద దిండ్ల క్రిందా వెతికాడు. నలిగి పోయిన డైరీ దొరికింది. ఆశగా చూచాడు కాని... క్రొత్త డైరీ ప్రారంభించి మూడు నెలలైంది. అందులో

రచన :
శ్రీమతి పతానేని శ్రీశైల భ్రమరాంబ.

జనవరి నెల తర్వాత కాగితాలన్నీ చింపివేయ బడ్డాయి. ప్రసాద్ ముఖం సంతోషంతో విప్పారింది. కృష్ణమూర్తి గారూ! అమ్మగార్ని చిన్నప్పుడు ఎవరికైనా యిచ్చి పెళ్ళి చెయ్యాలని గాని, లేక మీ అమ్మని ప్రేమిస్తున్న వారుగాని ఎవరైనా వున్నారేమో మీకు తెలుసా?"

"అబ్బే అల్లాంటిదేమీ లేదండి. మా అమ్మ బీద యింట్లో పుట్టినా ఆవిడ అందాన్ని, సుగుణాన్ని చూచి మా పెంపుడు తండ్రిగారు పెళ్లాడారు. కాంతమ్మగారికి తన భర్త అంటే ఎంతో ప్రేమ. వయస్సులో తేడా వున్నా చాలా అన్యోన్యంగా వుండే వారమని అమ్మ చెప్పేది."

"థాంక్స్! ఇంక వెళ్లొస్తాం - రెండు రోజులలో హంతకుణ్ణి పట్టి చూపిస్తా" అన్నాడు ప్రసాద్.

"కరణం సుబ్రహ్మణ్యమే ఈపని చేయించి వుంటాడని నా నమ్మకం. రాధని ఎల్లాగైనా పెళ్ళిచేసుకోమని నాతో చెప్పడమే కాకుండా వారం క్రిందట మా అమ్మతో కూడా తప్పక చేసుకోవాలని చెప్పి వెళ్ళినట్లుగా యిక్కడి వాళ్లంతా చెబుతున్నారు."

ఇనస్పెక్టరు శర్మ సందేహ నివారణ అయినట్లుగా "ప్రసాద్! యింక ఏమీ అనుమానంలేదు. హంతకుడు ఆ కరణమే - యిప్పుడే ఆతన్ని అరెస్ట్ చేస్తా" అంటూ హుషారుగా అక్కడి నుంచి వీధిలోకి వచ్చాడు.

సైకిల్ చక్రాలకంటే వేగంగా ప్రసాద్ బుర్రలో ఆలోచనా తరంగాలు సాగిపోతున్నాయి.

కరణం యింటిముందు పోలీసులతో సహా శర్మ ప్రసాద్ సైకిళ్లు దిగారు.

"నా డ్యూటీ ప్రకారం మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాం!" అని వీధిలో కూర్చున్న సుబ్రహ్మణ్యం చేతులకి గొలుసులు వేయించాడు శర్మ.

"ప్రసాద్! ఏమిటీ అన్యాయం? నా స్వభావం నీకు తెలీదా?"

"కరణంగారూ! రెండు రోజుల్లోనే నీ రహస్యాన్ని ఛేదించి నిజం నిరూపించి చూపిస్తాను. అంతవరకూ మీరు జైల్లో వుండక తప్పదు. అన్నాడు బాధగా ప్రసాద్."

"పోయిన సొత్తుకోసం యిల్లు సోదాచెయ్యాలి!" అన్నాడు శర్మ.

యిల్లంతా పోలీసులు సోదా చేస్తున్నారు. రాధ ఆమె తల్లి పడుకునే గదిలోకి కూడా శర్మ ప్రసాద్ పోలీసులు వచ్చారు. ప్రసాద్ దృష్టి అప్రయత్నంగా ఆగదిలో గోడనున్న ఫోటో ఆకర్షించింది ౨ నిమిషాలు బాగాపరిశీలించిచూచాడు. అంతలోగుచిర్త్వనవాడికి మళ్లే గభీలున వీధిలోకి వచ్చి కరణంగారూ! కృష్ణమూర్తిని కాంతమ్మ గారు పెంచుకునేసరికి ఆ పిల్లవాని వయస్సెంత?'

'అబ్బే! ఎంతోనా? ఏడాది కుర్ర వాడు. తనతో బాగా మాత్తివుంటాడని చంటివాణ్ణే పెంచుకోవాలంది'

'ఆ అబ్బాయిని కన్న తల్లితండ్రులు ఎవరో మీకు తెలుసా?'

'ఆ అబ్బాయికి తండ్రి పోయాడు. తల్లికి, టి. బి. వచ్చింది. ఆ పరిస్థితిలో యింక తల్లి చచ్చిపోతుందని డాక్టర్ చెప్పడంతో ఈ చంటిబిడ్డను ఎవరైనా పెంచుకుంటే యిస్తాననడంతో అంతకుముందునుంచే కాంతమ్మకు కొడుకును పెంచుకోవాలని వుండడంచేత ఆ బిడ్డను తీసుకునే ఏర్పాటు చేశాం. బంధువులందరి ఆమోదంపైనా కాంతమ్మ ఆ కొడుకుని పెంచుకుంది.'

'ఆ కుర్రవాణ్ని పెంపుయిచ్చిన నాల్గురోజులకే యిక్కడే పోయింది వానితల్లి.'

'అయితే ఆవిడ తాలూకా బంధువులు ఎవరైనా పోయినప్పుడు వచ్చారా?'

'అబ్బే; ఎకాఎకీ రాజమండ్రి ఆస్పత్రినుంచి ఇక్కడికే వచ్చింది. ఆవిడ తాలూకా బంధువులకి పోయాక ఆ వార్త కాంతమ్మగారే తెలియపర్చమన్నారు.'

'మిష్టర్ శర్మా! నేను సేకరించవలసిన ఇన్ఫర్మేషన్ కొంతవుంది. రేపు సరిగ్గా ఈసమయానికి నేను మిమ్మల్ని కల్సుకుంటా. హంతకుణ్ని పట్టుకోడానికి కావల్సిన సరంజామా చేసుకుని సిబ్బందితో సిద్ధంగా మీ స్టేషన్లో వుండండి. నేను యిప్పుడే ఆతనిమీద వెళ్ళిపోతున్నా' అన్నాడు-

'ప్రసాద్! నాకు కరణంమీద అనుమానంగా వుంది కాబట్టి, యీయన్ని నా డ్యూటీ ప్రకారం తీసుకుపోతున్నా' అన్నాడు శర్మ.

'సరే మీ యిష్టం' అంటూ ప్రసాద్ సైకిలెక్కి రివ్వున వెళ్ళిపోయాడు శర్మ. మిగతా పోలీసులు కరణం సుబ్రహ్మణ్యమును తీసుకుని స్టేషన్వైపుకి కదిలారు.

* * *

మధ్యాహ్నం సరిగ్గా పన్నెండుగంటల సమయములో ప్రసాద్ కారుమీద వచ్చి 'శర్మా! అర్జంటుగా పోలీసులతో సహా కాంతమ్మ యింటికి బయల్దేరాలి.' అంటూ తొందర చెయ్యడంతో యస్. ఐ. శర్మ ఏదో అడగబోయాడు.

'హంతకుడు దాటిపోకుండా మనం తొందరగా వెళ్ళాలి' అంటూ ఖంగారుగా చెప్పడంతో అంతా సైకిళ్ళు ఎక్కారు.

అందరూ వాయువేగ మనోవేగంతో కాంతమ్మ గుమ్మంలో దిగారు. సరిగ్గా అప్పుడే బయల్దేరబోతూన్న వినాయకరావుని కృష్ణమూర్తి పెత్తల్లి సాగనంపుతూ 'మళ్ళీ రెండురోజుల్లో తప్పక రావాలిసుమా?' అని చెప్తున్నారు. సరిగ్గా అంతలోవచ్చిన పోలీసు సిబ్బందిని చూసి విస్తుబోయాడు వినాయకరావు.

డిటెక్టివ్ ప్రసాద్ చిరునవ్వుతో 'వినాయకరావు గారూ! మీరేమీ ఖంగారుపడకండి' అన్నాడు.

'నేను వెళ్ళివస్తా' అంటూ మెట్లుదిగి వెళ్ళబోయాడు వినాయకరావు.

'ఆగు - ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యకుండా నిలబడు' అంటూ సింహగర్జన చేశాడు ప్రసాద్.

'నేనెందుకు? నాకు బస్సుకు టైమ్ అయింది-మీరు లోపలికి వెళ్లి చూచుకోండి' అంటూ గాంభీర్యంగా జవాబు యిచ్చాడు వినాయకరావు.

'క్షణం సేపట్లో మీ కెందుకో నేనే చెబుతాను. శర్మగారూ! చూస్తారేం? వినాయకరావు చేతులకి కడియాలు తొడగండి' అన్నాడు రౌద్రంగా.

వినాయకరావు చేతులకి బేడీలు తగిలించబడ్డాయి. కృష్ణమూర్తి మిగతావాళ్లు అంతా ఆయోమయంగా చూస్తున్నారు.

'మామయ్యకి ఎందుకు ఈ సంకెళ్ళు? ఈ కష్టసమయములో యీయనే మాకు దిక్కు.' అంటూ కాంత అక్కగారు కన్నీరుతో చెప్పింది.'

అసలు విషయమేమిటో చెప్పనున్నట్లుగా శర్మ ప్రసాద్ ముఖంలోకి చూచాడు.

'రాధాకృష్ణుల వివాహానికి అడ్డువచ్చిందన్న కోపంతో ఈ నేరంఅంతా కరణంమీదికి నెట్టవచ్చునని ఎంతో తెలివిగా ఈ హత్యచేశాడు వినాయకరావు. ఆ అనుమానం బలమయ్యేటట్లుగా ఒక వ్యవహారం కల్పించి ఆ రాత్రి కరణం ఊళ్లో లేకుండా ఏర్పాటు చేశాడు. రాత్రంతా తను పడుకున్న గదిలోనే వున్నట్లుగా అన్పించాలని ఎనభై బీడీలు అంటించి ఆ బూడిదఅంతా దులిపాడు. కాని ఆ బీడీలు నోట్లో పెట్టుకుని కాల్చినట్లుగా గుర్తుండాలనే సంగతి మర్చిపోయాడు. ముఖంనిండా గీర్లు ఏమిటన్నప్పుడు తబ్బిబ్బుపడి ఛటుక్కున చెట్లు చీరుకుంది అన్నాడు. ఎంతటి పొరపాటున నడుస్తూన్నా, ముఖం, బుగ్గలు, గెడ్డం చేతులూ అన్నీ చీరుకోవు అన్నే ఆలోచన అతని మెదడులోకి రాలేదు. నెల్లాళ్ళనుంచీ శాంత మీద మక్కువతో వున్న వినాయకరావు ఆమెను బలాత్కరించబోయేసరికి ఒళ్లంతా గీరి, రక్షి తప్పించుకొందుకు ప్రయత్నించింది. గాని చివరకు ఈతడేజయించి ఆమెను చెరిచాడు. క్రిందపడివున్న శాంత మళ్ళీ లేవబోయేసరికి సాయంత్రమే తను జాగ్రత్తచేసిన రోకలితో ఆమెను కసితీరా మొత్తాడు. శాంత గదిలోకి వచ్చి చూచేసరికి మంచంమీద డైరీవుంది. ఆ డైరీలో తనతల్లి పోయినప్పటినుంచీ డబ్బుకోసం ఈ మేనమామ పీడించడం. తనవైపుకి వెలిగా చూడ్డం మేనమామమీద తనకెంత అసహ్యత వుందో అంతా అందులో వ్రాసుకుంది. అందుకే ఆ కాగితాలు మాత్రం చింపివేసి ఆడైరీ దిండు క్రింద పడవేశాడు. కాని ఆరాత్రే ఆమె వ్రాస్తూన్న కథకి 'మామగారి మర్యాద' అనే హెడ్డింగు పెట్టి వినాయకరావు చేష్టలన్నీ కథగా వ్రాసింది. అందులో తన తల్లి పోయినప్పుడు మేనమామ ప్రవర్తన, తర్వాతఅతడు వచ్చినప్పుడల్లా వుండేతీరు, చివరకు మేడమీద గోడలకి పటాలు పెట్టేటప్పుడు కూడా అతడు ఒక్కడూ వుండడం యిష్టంలేక కరణంగారిని కూడా పిల్పించినట్లుగా స్పష్టంగా అర్థమౌతోంది. అంతవరకూ వ్రాసి యింకేమి వ్రాయాలో అర్థంకాక తేదీవేసి మరిచి సగం కథను బీరువాలో పెట్టింది. ఆమె అలవాటు ప్రకారం తర్జనులో వ్రాత పూర్తిచేసిన టైమ్‌కూడా. గం 11-20 ని. అనివుంది. దాన్నిబట్టి చూస్తే హంతకుడు ఆమె గదిదగ్గరకు వెళ్లేసరికి గం 11-30 ని. అవుతుంది హత్య రాత్రి 12 గం-కి జరిగినట్లు డాక్టరు చెప్పాడు. అరగంటలో పెట్టెలు ఇనప్పెట్టె తెరచి నగలు, ధనం మూటగట్టుకుని సైకిల్‌మీద ముక్తేశ్వరంలో ఒక రహస్య ప్రదేశంలో దాచివచ్చాడు. అంతదూరం సైకిల్ త్రొక్కడంవల్ల పంచరు అయిన రోడ్డు దుమ్ము అయినా పూర్తిగా పోకుండా కాలువలో స్నానంచేసి గబగబా వచ్చాడు. అయితే ముక్తేశ్వరంలోనే చోరీసొత్తు దాచడానికి నిదర్శనం డైరీలో చింపిన కాగితాలు అతని జేబులో వుండిపోయాయి. అవి అక్కడ ముక్క ముక్కలుగా చింపి అగ్గిపుల్లతో అంటించారు. అవి పూర్తిగా కాలిపోయాయనుకున్నాడు కాని కొన్నికొన్ని ముక్కలు సగంకాలినవి అక్కడ దొరికాయి. తను మేడ ఎక్కడానికి వీలు కుదిరేందుకు మళ్ళీ తను వచ్చేవరకూ యింట్లో వాళ్ళు లేవకుండా వుండేందుకు ఈతడు చేసినపని, ఆ తెలివి హర్షించదగిందే రాత్రి పడుకోబోయేముందు కాంతమ్మ అక్కగారికి కాఫీ త్రాగే అలవాటువుంది. ఈ రెండూ గుర్తించిన వినాయకరావు కాఫీలోనూ చుట్టలోనూ మత్తుపదార్థం పెట్టాడు. అందుచేత వారిద్దరూ ఏడు గంటలవరకూ లేవలేకపోయారు. వాళ్లు లేస్తేనే కాని యింట్లో తలుపులు తెరుచుకోవు, యిప్పుడు వెళ్లిపోయి ఆ డబ్బు, నగలు జాగ్రత్తగా రేవు దాటించి భద్రం చేసుకుని రావాలనుకున్నాడు. యిదీ హత్యారహస్యం,''

''పోయిన సొత్తంతా ఎక్కడుందో మీరు చూచారా?'' ఆశ్చర్యంగా అడిగారు అక్కడవున్న వాళ్లంతా''

''క్షణంలో వీనిచేతనే చెప్పించి మీ ముందుకు తెప్పిస్తాను'' అన్నాడు గంభీరంగా ప్రసాద్.

''అయితే ప్రసాదం బాబూ! కృష్ణమూర్తి గారికి రాధమ్మగారిని యిచ్చి పెళ్ళి చేసుకోవడం కాంతమ్మగారికి ఎందుకిష్టంలేదో?'' అంటూ ముందుకువచ్చి అడిగింది వీరమ్మ.

''వాళ్ళిద్దరూ అన్నా చెల్లెళ్లు కాబట్టి'' ఆమాట వినేసరికి అందరూ ఆశ్చర్యంతో శిలా ప్రతిమల్లా నిల్చుండిపోయారు.

''అదేమిటి డిటెక్టివ్ ప్రసాద్ గారూ! మీరు చాలా వింతగా చెబుతున్నారే!'' అంటూ అత్యాశ్చర్యంగా అడిగాడు కృష్ణమూర్తి.

"అవును కృష్ణమూర్తి గారూ అసలు చిదంబర రహస్యం అంతా అక్కడేవుంది.

"ఆ విషయం గూడా ఏమిటో వెంటనే చెబుతారా?" అంటూ ఇనస్పెక్టరు శర్మ ప్రసాద్ వైపుకి చూచాడు. చెప్పమన్నావా? అన్నట్లుగా కృష్ణమూర్తి ముఖంలోకి చూచాడు డిటెక్టివ్ ప్రసాద్.

"డిటెక్టివ్ ప్రసాద్ గారూ! మీరేమీ దాచక్కర్లేదు. మీరు యేవిషయాన్ని పరిశోధించి తెల్సుకున్నారో అంతా బాహాటంగా చెప్పెయ్యొచ్చు" అన్నాడు కృష్ణమూర్తి.

"కరణం యింట్లో సోదా చేసేటప్పుడు రాధ అమె తల్లి పడుకునే గదిలో గోడనున్న ఫోటో చూడగానే నాకో అనుమానం వచ్చింది. గోవిందరావు పెళ్ళినాటి ఫోటో అది. సరిగ్గా ఆనాటి గోవిందరావు గారి పోలికలు అన్నీ ఈనాడు కృష్ణమూర్తిలో అచ్చుగుద్దినట్లు కన్పిస్తున్నాయి. అదే అనుమానంతో కృష్ణమూర్తి జన్మ రహస్యం భేధించాలనుకుని. ఆనాడు పెంపు యిచ్చిన తల్లి వుండే రాజమండ్రి హాస్పత్రికి వెళ్లాను అప్పుడు వుండే డాక్టరమ్మను కల్సుకున్నాను. ఇప్పుడామె వృద్ధురాలై విశ్రాంతిగా వుంది. ఆమెను ఎల్లాగైనా చెప్పమని కోరడంతో ఎంతో కష్టంమీద నిజం చెప్పింది.

జగన్నాథం మొదటి భార్యకు సుబ్రహ్మణ్యం గోవిందం తమ్ములు. ఆ చనువుచేతనే గోవిందం ఎప్పుడూ జగన్నాథం యింట్లోనే వుండేవాడు. శాంతమ్మ కాపురానికి వచ్చినా గోవిందాన్ని తన యిల్లు వదలవద్దన్నాడు జగన్నాథం. వారిద్దరిమధ్యా ఒకబిడ్డలా కల్సిపోయాడు గోవిందరావు.

జగన్నాథం చనిపోయిన సంవత్సరానికి గోవిందరావుకి బి. ఎ. లో ఒకపార్టు పోయింది. శాంతమ్మ యింట్లోనే వుండి చదువునేవాడు. ఒకనాటి ఆవేశపరిస్థితుల్లో పద్దెన్మిదేళ్ల శాంత ఇరవైఏళ్ల గోవిందం ఒళ్లు మర్చిపోయారు. ఉద్రేకంలో తప్పటడుగు వేశారు- ఆ ఫలితమే కృష్ణమూర్తి. కాని అప్పట్లో శాంత యిల్లా చేసిందని లోకం గుర్తించకుండానే గోవిందరావు శాంతనీ ఆమె తల్లినీ వెంటబెట్టుకుని తీర్థయాత్రలనే నెపంతో బయల్దేవారు. రాజమండ్రిలో శాంత మగపిల్లవాణ్ణి ప్రసవించింది. ఆ బిడ్డను అజ్ఞాతంగా లేడీ డాక్టరు పెంచింది. ప్రాణాపాయస్థితిలోవున్న ఊరూ పేరూ లేని ఒక అనాధురాలిద్వారా ఆ బిడ్డని శాంతమ్మకి పెంపు ఏర్పాటు చేశాడు గోవిందరావు. తను, తన తమ్ముడు గోవిందం కల్సి ఈ బిడ్డని పెంపు యిప్పించే యేర్పాటు చేశాం కాబట్టి తన తమ్ముని కూతురు రాధని ఎల్లాగైనా కృష్ణకిచ్చి పెళ్లి చెయ్యాలని సుబ్రహ్మణ్యం తాపత్రయ పడ్తున్నాడు. ఆ కారణాన్ని ఆధారం చేసుకుని వినాయకరావు హత్యచేశాడు. పోయిన ధనం ఎంత వుందో శాంతకి తప్ప మరెవ్వరికీ తెలియదని వినాయకరావు ఊహించాడు. ఈ ఖూనీ చెయ్యడానికి హెచ్చుగా తోడ్పడినవి శాంతమ్మగారి కథలే. ఆమె జీవితంలో ఒక్కసారి పొరపాటు చేసినా మళ్లీ యింక అట్టి ఆలోచన రాకుండా రచయిత్రిగా మారింది.

అందరూ ఆశ్చర్యంగా ఈ చిదంబర రహస్యాన్ని వింటూ శిలాప్రతిమల్లా నిల్చుండిపోయారు. హంతకుడు వినాయకరావుని వెంటబెట్టుకుని శర్మ పోలీసు సిబ్బంది ముందుకు నడిచారు.

సమాప్తం.

